# ఓం శ్రీ సాయిరామ్

# ప్రశాంతి సందేశ్ కి స్వాగతం.

# పాడ్‌కాస్ట్ 235

# ఆధ్యాత్మిక అహంకారం -మొదటి భాగం

***(ఈ అంశము మీద విషయాలను ప్రొఫెసర్ అనిల్ కుమార్ గారు రచించిన సాయి కాలేజీ అనే పుస్తకం నుండి పేజీలు 205 నుండి 210 వరకు గ్రహించబడినది)***

*********

ఈ విషయం మీద సారాంశమును Prof.Anil Kumar గారు రచించిన "Sai Chology" అనే పుస్తకము నుండి పేజీలు 205 నుండి 210 వరకు గ్రహించబడినది.

అధ్యాత్మిక అహంకారము తనని తాను ఎలా వ్యక్తం చేస్తుంది? అది శాంతంగా ఉండదు. అది ఒక పాము వలె కరువకుండా పడగ ఎట్టి బుస్సుమంటూ ఉంటుంది.

ప్రాపంచిక అహంకారం మూడు మార్గాలుగా వ్యక్తమవుతుంది. స్వాధీనత భావం, స్వీయ ప్రాముఖ్యత, స్వీయ అవగహన.

తనకు అన్నీ తెలుసు అనేది ఒక వ్యక్తి యొక్క అధ్యాత్మిక అహంకారం. అంటే పవిత్ర గ్రంధములన్నీ తెలుసు అనే భావన.

అధ్యాత్మిక అహంకారం యొక్క రెండవ గుణం ఏమిటంటే వైరాగ్యం లేదా పొదుపుగా ఉండడం, ఉపవాసం, చాలా తక్కువగా తినటం లాంటి కఠిన పద్ధతులూ. కానీ స్వీయ హింస అధ్యాత్మిక గుర్తు కాదు. అది అహంకారం యొక్క ఒక వ్యక్తీకరణ .

ఒక సారి ఒక విధ్యార్ధి బాబా వారు తనతో మాట్లాడాలని ఆత్మహత్యా యత్నం చేశాడు. స్వామి ఇట్లా స్పందించారు " నేను ఈ శరీరాణి ఖాతరు చేయను" నువ్వు ఈ శరీరాన్ని వదలినా, రేపు నీకు ఇంకో శరీరం లభ్యమవుతుంది. నీతో నా బంధం శాశ్వతమైనది. నీతో నా సంబంధం లయము లేనటువంటిది. అందుచేత ఈ జీవితం గురించి నాకు ఆందోళన లేదు.

దీని గురించి మనం గ్రహించవలసినది ఏమిటంటే వైరాగ్యం లేదా స్వీయ హింస భగవంతుంది మెప్పు ఎప్పుడూ పొందదు. అటువంటి స్వీయ హింస అహంకారం యొక్క వ్యక్తీకరణ మాత్రమే. నిరాశగా, గంబీరంగా, చెదిరిపోయిన జుట్టుతో అదే పనిగా ఏడవడం లాంటి వ్యక్తులను మనం సాయి కుల్వంత్ హాల్ లో చూస్తాము. అటువంటి ప్రవర్తన సరియైనది కాదు. ఆధ్యాత్మికత కూడ కాదు.

శరీరాన్ని హింస పెట్టడం, శరీరం ప్రదర్శించదగ్గదిగా పోవడం, సరి యైన సమయంలో ఆహారం తినకపోవడం ఆధ్యాత్మికత కాదు. మనం చక్కగా ఎందుకు ఉండాలి? చక్కగా ఉండడం కాకుండా, అవతల వ్యక్తి చూసేదాని మీద గౌరవం ముఖ్యం. వారు మన అహంకార రూపం చూసి సిగ్గు పడకూడదు.

అధ్యాత్మిక అహంకారం యొక్క మూడవ గుణం మానసిక శక్తి ఉందని నటించడం. ఇది ఏమిటి ? కొంత మంది అంటారు "మీకు తెలుసా " బాబా వారు నాకు శక్తి ఇచ్చారు. నీకు వచ్చే సంవత్సరం లో ఏమవుతుందో చెప్పగలను".

బాబా వారు ఎవరికీ శక్తులను బదలి చేయలేదు. ప్రతి వ్యక్తి శక్తివంతుడే. వున్న తేడా ఏమిటంటే ఒక వ్యక్తి చాటుతాడు. మిగిలిన వారు నిశ్శబ్దంగా ఉంటారు.

తెలుసుకోవలసినది ఏమిటంటే, మనం భగవాన్ దగ్గరకు భౌతిక స్థితికి మించిన మహాద్భుతం కోసం వచ్చాము. మనం ఉంగరాలు లాంటి భౌతిక వస్తువుల కోసం కాకుండా, ఆధ్యాత్మికత కోసం వచ్చాము. నేను ఇధి చేయగలను, అది చేయగలను అనే మానసిక శక్తివంతమైన మాటలను వ్యక్తపరచడం అహంకారం మాత్రమే.

ఒకప్పుడు దర్శన సమయంలో స్వామి నడుస్తూ ఉండగా, ఒక బాలుడు అకస్మాత్తుగా తన చేయి చాచాడు. బాబా వారు వారి చెయ్యిని ఆ బాలుని చేయిపై పెట్టి తొందరగా సాగిపోయారు. అది స్వామి ఆ బాలునితో కరచాలనం చేస్తున్నట్టుగా కనిపించింది.

అందరూ ఆ బాలునితో స్వామి కరచాలనం చేయడం ఎంతో అదృష్టమని అన్నారు. అప్పు ఆ ఆబలుడు భగవాన్ తనకు ఉంగరం కూడ బహుకరించారని చెప్పాడు. స్వామి ఆ ఉంగరాన్ని ఎవ్వరికీ తెలియకుండా ఆ బాలునికి ఇచ్చారు. దివ్య శక్తులు అందరికీ చూపించడం కోసం కాదు. అవి ప్రదర్శన లేదా ఆర్భాటం లేకుండా వ్యక్తమయ్యే దివ్యానుగ్రహం యొక్క సంకేతములు మాత్రమే.

మరొక బాలుడు ఎన్నో సంవత్సరముల నుండి తలనొప్పితో తరచూ బాధపడుతూ ఉండేవాడు. భగవాన్ ఆ బాలుని పిలిచి అతనితో సంభాషించారు. ఆ బాలుడు తాత్కాలికంగా తన తలనొప్పి బాధను మరిచిపోయి నవ్వుతూ ఉన్నాడు. హఠాత్తుగా స్వామి ఆ బాలునికి పది టాబ్లెట్స్ మూడు రోజులకు ఇచ్చారు. ఎవ్వరూ ఇది గుర్తించలేదు.

అందుచేత మానసిక శక్తి ద్వారా ఇదీ అదీ చేస్తామని గొప్పగా చెప్పుకునేది అధ్యాత్మిక అహంకారం నుంచి పుట్టినదే. ప్రశాంతి నిలయం లో బాబావారు చేసే ఎన్నో పనులు రేడియో ద్వారా, టెలివిజన్ ద్వారా, వార్తాపత్రికల ద్వారా తెలియబడవు. ఎందుచేత? అవి అసలైనవి, తాజా అయినవి. అయితే మానసిక వ్యక్తి తన శక్తులను అవతల వారికి బాహాటం చేస్తాడు. అందులోనే స్వీయ ప్రాముఖ్యత ఉంది. మనం ఇటు వంటి అహంకారం పట్ల జాగ్రత్తగా ఉండాలి.

మొత్తంగా చెప్పాలంటే, అధ్యాత్మిక అహంకారం మూడు విధాలుగా వ్యక్తం చేస్తుంది. 1. అనీ తెలుసు అనే భావం 2. వైరాగ్యం లేదా స్వీయ హింస 3. మానసిక శక్తి మరియు ఇవన్నీ బాహాటంగా తెలియచేయడం.

మానసిక శక్తి నుంచి వచ్చే అధ్యాత్మిక అహంకారం గురించి కొన్ని ఉదాహరణలు చూద్దాము. ఒకసారి ఒక వ్యక్తి శ్రీరామ కృష్ణ పరమ హంస ల వారి దగ్గరకు వచ్చి తను ఒక అధ్యాత్మిక ఔత్సాహికుడను అని, 18 సంవత్సరములుగా తపస్సు చేస్తున్నాను అని చెప్పాడు. అందువలన తనకు గాలిలో ఎగిరే శక్తి వచ్చిందని చెప్పాడు. పరమహంసల వారు నవ్వడం మొదలు పెట్టారు. ఆ వ్యక్తి శ్రీ రామకృష్ణుల వారిని నవ్వడానికి కారణం ఏమిటని అడిగాడు. శ్రీ రామకృష్ణుల వారు ఇలా చెప్పారు “దోమలు తలస్సు చేయకనే ఎగురుతాయి ” అని నవ్వుకుంటున్నాను. అందుచేత నువ్వు ఇంత కాలం ఎందుకు తపస్సు చేశావు? అది అంతా వ్యర్ధం. అందుకనే నేను నవ్వుతున్నాను. నువ్వు కాలం వృధా చేసుకున్నావు.

ఇంకో వ్యక్తి శ్రీ రామకృష్ణ పరమహంసల వారితో చర్చించాలని ఆయన దగరకు వచ్చాడు. శ్రీ రామకృష్ణ పరమ హాస గారు తనకు చర్చ ఇష్టం లేదని, తాను అక్కడ సంభాషించడానికే ఉన్నానని చెప్పారు. చర్చ, సంభాషణ వేరు. చర్చలో ఖండన ఉంటుంది. మరియు వరుసగా ప్రతిస్పందన, ప్రతి చర్య , హింసాత్మక వ్యతిరేకత ఉంటాయి.

కాని సంభాషణలో ఒకరికొకరు జ్ఞానం పంచుకుంటారు. శ్రీ రామకృష్ణ పరమ హంసల వారు ఎప్పుడూ ఎలాంటి ప్రసంగాలు ఇవ్వలేదు. ఆయన ప్రసంగములను “పరమహంస సంభాషణలు ” అని అంటారు. అందులో ఆయన జ్ఞానాన్ని అందరితో పంచుకుంటారు.

కాని ఒక వ్యక్తి శ్రీ రామకృష్ణుల వారిని తాను నది మీద నడుస్తూ నదిని దాటగలను అని, వారిని అలాగా నదిని దాటమని సవాలు చేశాడు. దానికి శ్రీరామకృష్ణులు వారు దుఃఖిస్తూ, కళ్ల నీళ్లు విడిచారు. అప్పుడు ప్రజలు వారి దుఖమునకు కారణము అడిగారు. ఆ వ్యక్తి నది మీద నడవ గలడని , వారు నడవలేని కారణముగా దుఃఖిస్తున్నారా అని అడిగారు.

శ్రీ రామకృష్ణులు వారు ఇలా చెప్పారు. కాదు కాదు నదిని దాటుదానికి 20 లేదా పైసలు లేదా 25పైసలు ఇస్తే దాటవచ్చు. దాని కోసం నది మీద నడవటం ఎందుకు దాటాడానికి పడవలు, ఓడలు ఉన్నాయి. నీటి మీద నడవడానికి అధ్యాత్మిక సాధన, తపస్సు దేనికి చేయడం? అప్పుడు శ్రీ రామకృష్ణ పరమ హంసల వారు ఇలా అన్నారు. అధ్యాత్మికగా గాలిలో ఎగరడానికి, నీటి మీద నడవడానికి కాదు. అది అంతరంగా వెళ్లడానికి ఉంది. నువ్వు అంతర్గతంగా వెళ్లాలి. ఇటువంటి గాలిలో ఎగరడం, నీటి మీద నడవడం లాంటి ప్రకటనలు అహంకారాన్ని స్వీయ ప్రాముఖ్యతను సూచిస్తాయి. అంతకు మించి ఏమీ లేదు.

ఈ నేను అనే తత్వాన్ని, అహంకారాన్ని పోగొట్టుకుంటే కాని భగవంతుని అనుభూతిలోకి తెచ్చుకోలేము. “నేను ” అనేది అంతరిస్తే కాని, భగవంతుని దర్శించలేము.

ఒక సంగీత కచేరీలో వాయిద్యాలను ఒక పరిపూర్ణ సామరస్యంతో వాయిస్తారు. ప్రతీ ఒక కళాకారుడు తన వాయిద్యమును వాయిస్తాడు. కానీ మనం ఎవరు ఏమి వాయిస్తున్నారో చెప్పలేము. ఎందుకంటే ఈ వాద్య బృందం పరిపూర్ణ సమ్మేళనం, సామరస్యంతో ఉంటుంది.

అలాగే మనలోని ఒక్కరూ అందరిలో ఉంటే మరియు ఆ ఒక్కటి మొత్తంలో ఉంటే, మనం భగవంతుని సందర్శించక లుగుతాము. మనం చేయవలసినది ఒక్కటే, అదియే మొత్తంలో ఒక భాగంగా ఉండటం, ఒక్క రంగు మాత్రమే అండగా ఉండదని కాదు. Violet ,indigo , blue , green , yellow , orange మరియు red colours అన్నీ కలిపి ఒక rainbow లాగా అందంగా కనిపిస్తాయి. ఎందుకంటే ఈ ఏడు రంగులు ఒక దానికి ఒకటి కలిసిపోయి కనులకు ఎంతో అందంగా కనిపిస్తాయి. దీని నుంచి మనం నేర్చుకోవలసినది ఏమిటి అంటే rainbow లాగా సామరస్యంగా అన్నీ రంగుల కలయికగా ఉండాలి. మనం ఒక వాద్య బృందంలా ఉండాలి. దాని వలన మన అహం నశిస్తుంది.

ఈ ముఖ్యమైన అంశం మీద Prof. Anil Kumar నుంచి వచ్చేవారం ఇంకా తెలుసుకుందాం.అంతవరకు శెలవు.

JAI SRI SAI RAM .